శ్రీ గాదెలాల శతకము

S|no 322

13281

శ్రీశారదాంబాయైనమః

శ్రీగానలోలశతకము

శ్రీ పుల్లేపు వేంకటసుబ్బరాయమంత్రి

ద్వితీయపుత్రుండగు

నాగభూషణకవి విరచితము.

పబ్లిషరు:

రామా అండ్ కో.,

హెడ్డాఫీసు, ఏలూరు, కృష్ణాజిల్లా.

1914

Copy-right.] [Price 1

SCAPE & CO.,

PRINTERS, BOOK BINDERS & TYPE FOUNDERS, ETC.

COCANADA.

శ్రీ

గానలోలశతకము

ఇది

శ్రీ పుల్లేపు వేంకటసుబ్బారాయమంత్రి

ద్వితీయపుత్రుండగు

నాగభూషణకవి

విరచితము.

పబ్లిషర్సు.

రామా అండ్ కో.,

ఏలూరు, కృష్ణాజిల్లా.

కాకినాడ:

స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాల ముద్రితము.

1914

Price 1 Anna.] [వెల 1 అణా.

Copy-right.

శ్రీ

గానలోలశతకము.

విఘ్నేశ్వరుఁడు.

ఆ॥ వె॥ తండ్రికంటె గొప్ప ♦ తనమున మున్ముందు
పూజనముల నందు ♦ పుణ్యుఁ డెవఁడొ
యట్టివాని నెపుడు ♦ నాత్మఁ గొల్చెద నన్న
దీనియర్థ మేమి ♦ గానలోల. 1

సరస్వతి.

ఆ॥ వె॥ బాపనమ్మయయ్యుఁ ♦ బతిఁ గల్గియుండియు
రచ్చమీఁది కెక్కు ♦ రమణియేపొ
యట్టియామె నెపుడు ♦ నాత్మఁ గొల్చెద నన్న
దీనియర్థ మేమి ♦ గానలోల. 2

మంచము.

ఆ॥ వె॥ నాల్గు మొగము లుండు ♦ నళినోద్భవుఁడు గాఁడు
కనులు పదియు నాఱు ♦ గల్గియుండు
నాలుమగల కెప్పు ♦ డానంద మిచ్చును
దీనియర్థమేమి ♦ గానలోల. 3

కుర్చీ.

ఆ॥ వె॥ నాల్గుకాళ్లు నుండు ♦ నడుము చేతులు నుండు
వీను లనగ లేవు ♦ వీఁపు గలదు
రాజసభలయందు ♦ రాజిల్లు చుండును ॥దీని॥ 4

దువ్వెన.

ఆ॥ వె॥ పండ్లు నూఱుగలవు ♦ ప్రాణంబులును లేవు
జీవకోటి నెల్లఁ ♦ జిక్కఁబట్టు
నరులతలలపైన ♦ నాట్యంబు లాడును ॥దీని॥ 5

గునపము.

ఆ॥ వె॥ తలయుఁ దోఁకయుండు ♦ పలుఁకన్నులును లేవు
చెలఁగినరునిచేత ♦ మెలఁగు చుండు
పొడిచి తోఁకతోడ ♦ పుడమిని బెకలించు ॥దీని॥ 6

తాటిచెట్టు.

ఆ॥ వె॥ నరుఁడు పైకినెక్క ♦ తురగం బనఁగరాదు
పాలనిచ్చుఁ గాని ♦ బఱ్ఱెగాదు
కదిసి యొక్కచోట ♦ కదలక నిలుచుండు ॥దీని॥ 7

తిరుగలి.

ఆ॥ వె॥ మూఁడుకన్ను లుండు ♦ ముక్కంటి యనరాదు
కడుపు వీఁపు నడుము ♦ కాళ్ళు లేవు
తిరిగి ధాన్యములను ♦ దినుచు గ్రక్కుచునుండు ॥దీని॥ 8

బూరెలమూకుడు.

ఆ॥ వె॥ చెవులు రెండు గలవు ♦ చేతులు మఱిలేవు
కడుపు కలదు నోరు ♦ కనులు లేవు
అగ్నిమీఁద నెక్కి ♦ యన్ని భక్ష్యము లిచ్చు ॥దీని॥ 9

కుక్కగొడుగు.

ఆ॥ వె॥ గొడుగు గొడు గనెదరు ♦ గొడవగ జనులెల్ల
గొడుగు గా దనియెదు ♦ గుర్తు దెలసి
కాసి యనియు వర్ష ♦ కాలంబునను వచ్చు ॥దీని॥ 10

వంటినీడ.

ఆ॥ వె॥ నీరు మేఁ తడుగక ♦ నిఖిలకాలంబుల
వెంట నంటి యుండు ♦ బంటువలెను
నరుఁడు చేయుదాని ♦ మఱవక తాఁ జేయు ॥దీని॥ 11

కంసాలికత్తెర.

ఆ॥ వె॥ కాళ్లు రెండు గలవు ♦ కరములు మఱిలేవు
నోరు గలదు గాని ♦ నొసలులేవు
ముక్కుతోడ పసిడి ♦ మొక్కుచునుండును ॥దీని॥ 12

పొయ్యి.

ఆ॥ వె॥ నెత్తిపైన పాత్రి ♦ నెత్తుక నోటితో
నడవి కట్టెలెల్ల ♦ నట్టెమ్రింగి
యవని జనుల కెల్ల ♦ నన్నంబు నిచ్చును ॥దీని॥ 13

చందమామ.

ఆ॥ వె॥ కడుపునఁ గనిపెంచి ♦ కన్నె నిచ్చినయట్టి
మామ యుండగాను ♦ మఱచిపోయి
మామ యందు రొకని ♦ మానవు లెల్లరు ॥దీని॥ 14

పెండ్లికొడుకు, పెండ్లికూఁతురు.

ఆ॥ వె॥ కూఁతుఁ గొడుకుఁ గూర్చి ♦ గుణవంతు లెల్లరు
నాలుమగల జేసి ♦ హాస్యమాడి
పవ్వళింపుఁ డనుచుఁ ♦ బడకింటఁ జేర్తురు ॥దీని॥ 15

తరాజు.

ఆ॥ వె॥ రాజుపేరఁ బరఁగు ♦ రాజ్యఁ బనఁగలేదు
లెక్కచెప్పి ప్రజల ♦ చిక్కుదీర్చు
మంచిచెడ్డ లెఱుఁగు ♦ మతి యించుకయు లేదు॥దీని॥ 16

సాంబ్రాణి.

ఆ॥ వె॥ రాణిపేరఁ బరఁగు ♦ రాచకన్నియ గాదు
భరణిలోన నెపుడు ♦ పండియుండు
తనదుపేరు జెప్ప ♦ దైవంబు లరుదెంచు ॥దీని॥ 17

సురేకారము.

ఆ॥ వె॥ కారమనెడు పేర ♦ ఘనత కెక్కునుగాని
యుప్పరీతి నుండు ♦ చప్పరించ
నీరు తగుల కరఁగు ♦ నిప్పంట మండును ॥దీని॥ 18

నేరేడు.

ఆ॥ వె॥ నేనె రేఁడననుచు ♦ నిక్కుచు నొకచెట్టు
కాలవశముచేతఁ ♦ గాచు నట్టి
తనదుపండ్ల నెపుడు ♦ ధర్మంబుచేయును ॥దీని॥ 19

పాలిండ్లు.

ఆ॥ వె॥ నరుఁడు కట్టువట్టి ♦ మరుఁగైన యిండ్లలో
పాలు నింకియుండు ♦ మేలుగాను
వాని ద్రాగి నరులు ♦ వర్ధిల్లు చుందురు ॥దీని॥ 20

వెన్నపూస.

ఆ॥ వె॥ పూస గానిదాని ♦ పూసయందురు జనుల్
కాని గోవులందుఁ ♦ గల్గుచుండు
నఖిపదాఖిరుచులు ♦ నందులో నుండును ॥దీని॥ 21

చేటభారతము.

ఆ॥ వె॥ భారతం బటంచు ♦ పల్కుదు రెల్లరు
వ్రాఁత లేదు మఱియు ♦ గీఁత లేదు
పామర జనకోటి ♦ పఠియింపు చుండును ॥దీని॥ 22

లోకాభిరామాయణము.

ఆ॥ వె॥ భూమిమీఁద నొక్క ♦ రామాయణముకద్దు
చదువురాని వారు ♦ చదువఁగలరు
రామకథయుగాదు ♦ రమ్యంబు గనరాదు ॥దీని॥ 23

పుక్కిటిపురాణము

ఆ॥ వె॥ ధర పురాణ మనుచు ♦ దర్కింపఁబడుదాన
ముక్తిలేదు దైవ ♦ భక్తిలేదు
అదియె సోమరులకు ♦ నభ్యాసమైయుండు ॥దీని॥ 24

చిలుకతోటకూర.

ఆ॥ వె॥ శుకము వనము శాఖ ♦ యొకమాటులోపల
కుదిరియుండు నరయఁ ♦ గూర్మిలోడ
నదియె జనులకెల్ల ♦ నౌషధంబై యుండు ॥దీని॥ 25

రత్నపురుషపాకు.

ఆ॥ వె॥ రతనముమగవాఁడు ♦ రంగుగ నొకయాకు
మూడు నొక్కమాటఁ ♦ గూడియుండు
చెలఁగి చూడనిదియె ♦ సిద్ధౌషధంబగు ॥దీని॥ 26

గాడిదగడపాకు.

ఆ॥ వె॥ గార్ధభంబు మఱియు ♦ ఘనమైన గేహాళి
పర్ణమనగ నొక్క ♦ పదమునందె
నిమిడియుండు దీని ♦ నిత్తురుమందుగ ॥దీని॥ 27

కావడిపెట్టె.

ఆ॥ వె॥ రెండు చెవులు గలవు ♦ తుండంబును గలదు
నాల్గుకాళ్ళు గలవు ♦ నడకలేదు
జనులసొమ్ము లెల్లఁ ♦ దనపొట్ట నిడుకొను ॥దీని॥ 28

దీపస్తంభము.

ఆ॥ వె॥ ఒంటికాలుతోడ ♦ నింటిలో నిలుచుండు
తోఁకతోడ నీరు ♦ తొడరి త్రాగు
తనదు ప్రజ్ఞచేత ♦ తక్కిన వగపర్చు ॥దీని॥ 29

పంచదారచిలుక.

ఆ॥ వె॥ చిలుకటంచు మనిని ♦ దెలిసియుండియుఁ గూడ
పాపభీతిలేక ♦ బ్రాహ్మణులును
నలవ సొలవలుగను ♦ దలదుంచి తిందురు ॥దీని॥ 30

గరిటి లేక తెడ్డు.

ఆ॥ వె॥ పాకభేదములను ♦ బరికింపుచుండును
రుచిని దెలియలేదు ♦ రూఢిగాను
పరులమెప్పు చాల ♦ పడయుచు నుండును ॥దీని॥ 31

జల్లెడ.

ఆ॥ వె॥ వేయికన్నులుండు ♦ వేల్పు రేఁడా కాదు
కడుపు చెవులు నోరు ♦ కాళ్ళు లేవు
ధాన్యరాసులెల్లఁ ♦ దనివార భుజియించు ॥దీని॥ 32

కలము.

ఆ॥ వె॥ తలయుఁ దోకఁ గల్గి ♦ తాను కన్నులు లేక
వెండి రేకుపైన ♦ వెలసి యాడి
సిగ్గు విడిచి నసని ♦ చెవిమీఁదఁ గూర్చుండు ॥దీని॥ 33

చెప్పులజోడు.

ఆ॥ వె॥ మొనసి యింట నెక్క ♦ మూల గూర్చుండును
బట్టుబుట్టు మనను ♦ బైట నెపుడు
తనను గొన్నవాని ♦ తప్పక కాపాడు ॥దీని॥ 34

పెరిగి.

ఆ॥ వె॥ వరి యదేల పెరఁగు ♦ ధరణిపై మొదలంట
బావిలోన నేల ♦ బడును చెంబు
రెండు నొక్కమాట ♦ నుఁడును బరికింప ॥దీని॥ 35

మాయనే

ఆ॥ వె॥ ఎందుచేత చేప ♦ యెట్టికై చనుదెంచు
మనుజుఁ డెందుచేత ♦ మమత నొందు
రెండు నొక్కమాట ♦ నుండును బరికింప ॥దీని॥ 36

అరిగి.

ఆ॥ వె॥ ఆకలేలబుట్టు ♦ నన్నంబు తినినంత
తూనికేల తగ్గు ♦ తులనురాళ్ళు
రెండు నొక్కమాట ♦ నుండును బరికింప ॥దీని॥ 37

పాలుకు.

ఆ॥ వె॥ అన్నదమ్ములేల ♦ యలిచి పోట్లాడుట
పిల్లడేల యేడ్చు ♦ తల్లిఁజూచి
రెండు నొక్కమాట ♦ నుండును బరికింప ॥దీని॥ 38

చుట్ట.

ఆ॥ వె॥ తలను మానికంబు ♦ తనరార నిడుకొని
యూటలేక యొక్క ♦ పాటలేక
నరుని నోటిమీఁద ♦ నాట్యంబులాడును ॥దీని॥ 39

గొడ్డలికఱ్ఱ.

ఆ॥ వె॥ కులమునందు బుట్టి ♦ కులమునందు బెరిఁగి
కులవిరోధిచెల్మి ♦ గూడి యొకఁడు
కులమువారినెల్ల ♦ గూల్చివేయుచునుండు ॥దీని॥ 40

బంగరుతమలపాకు.

ఆ॥ వె॥ ఆకుకలదు పుడమి ♦ నదియేమి చోద్యము
పండిపోదు మఱియు ♦ నెండిపోదు
పడఁతుల తలలందుఁ ♦ బండుకయుండును ॥దీని॥ 41

అద్దము.

ఆ॥ వె॥ ఎంతరాజునైన ♦ నెదిరింప నెదిరించు
మాటలాడెనేని ♦ మాటలాడు
జనులు వానిజూచి ♦ సంతోషపడెదరు ॥దీని॥ 42

కాగడ.

ఆ॥ వె॥ జనునిమీఁద నెక్కి ♦ సభలోని కరుదెంచి
శోభగలుగఁజేయు ♦ సుజనులకును
గరము వానిజూచి ♦ దరిఁజేర రెవ్వరైన ॥దీని॥ 43

పరుపు.

ఆ॥ వె॥ నాల్గుకొమ్ములుండి ♦ నడుము కాళ్ళు లేక
త్రొక్కబడుచు దూది ♦ మెక్కిమెక్కి
నవసి జనులు బండ ♦ నాధారమై యుండు॥ దీని॥ 44

జముఖానా.

ఆ॥ వె॥ మేను వారలుండు ♦ మెకమునుకొన రాదు
చేరి మీద నగలు ♦ గూరుచుండ్రు
రచ్చలందు మిగుల ♦ రంజిల్లుచుండును॥ దీని॥ 45

గొళ్ళెము.

ఆ॥ వె॥ జనుల యిండ్లగాచు ♦ శునకం బనగరాదు
తలుపువద్దనుండు ♦ తప్పకుండ
ప్రజలు గృహము విడిచి ♦ బంధించి పోదురు దీని. 46

నల్లి.

ఆ॥ వె॥ జనుల గేహమందు ♦ జనియించు నేగాని
తనయుఁ డనఁగ రాదు ♦ తనకుదాను
యంటినంత నరుల ♦ వంటి నెత్తురు త్రాగు॥ దీని॥ 47

తరువాణి.

ఆ॥ వె॥ వాణియందురుగాని ♦ వాగ్దేవియూ కాదు
తనివిదీర జనులు ♦ త్రాగుచుండ్రు
క్రొత్త కుండలోన ♦ గూర్చుండు తప్పక ॥దీని॥ 48

యదార్థంబనిన నీరు, నిప్పు, గాలి.

ఆ॥ వె॥ నీరు క్రిందఁ బాఱు ♦ నిప్పు పైకిని బాఱు
గాలిలో వెలుపలఁ ♦ గదలుచుండు
నిప్పుడప్పుడనక ♦ నెప్పు డట్లుండును॥ దీని॥ 49

యదార్థము.

ఆ॥ వె॥ రేయి పగ లెఱుగదు ♦ వేయివిధంబుల
మంచిచెడ్డ లెఱుగ ♦ దించుకైన
కలిమి లే మెఱుగదు ♦ గణుతించి చూడంగ॥ దీని॥ 50

ఆకురాయి.

ఆ॥ వె॥ పర్ణమునకు నొప్పి ♦ పాషాణమున కొప్పి
వస్తువొకటి యుండె ♦ వసుధమీఁద
చెలఁగి విశ్వకర్మ ♦ చేతిలోనుండును ॥దీని॥ 51

ఉల్లిపాయ.

ఆ॥ వె॥ పది వలువలుగట్టు ♦ పణ్యాంగనయు గాదు
చెలఁగి నేలబుట్టు ♦ సీతగాదు
తన్నుగోసి నరులు ♦ తప్పక యేడ్తురు॥ దీని॥ 52

మరిగి.

ఆ॥ వె॥ విటపురుషులు నెల్ల ♦ వేశ్యనుంచగ నేల
పొయ్యిమీఁద కూఁడు ♦ పొంగనేల
రెంటు నొక్కమాట ♦ నుండును పరికింప ॥దీని॥ 53

యదార్థము.

ఆ॥ వె॥ చాకిరేవులందు ♦ చౌడుపఱ్ఱలయందు
పరిత్తిచెట్లయందు ♦ బరగుచుండు
మనుజులిందు మరుగు ♦ మరచిపోవుచునుండు॥ దీని॥

పట్టుపురుగు.

ఆ॥ వె॥ తనదుదేహమెల్ల ♦ ధారపోసి యొకండు
యిల్లు కట్టుకొనియు ♦ నింటదూరి
జనులచేతజిక్కి ♦ చచ్చును కటకటా ॥దీని॥ 55

కొలిమితిత్తి.

ఆ॥ వె॥ గాలి మెక్కుచుండుగాని ♦ సర్పముగాదు
తొడరి తనదుశోక ♦ త్రోడనూదు
పంచలోహములను ♦ వంచును తనబల్మి ॥దీని॥ 56

చిలుకకొయ్య.

ఆ॥ వె॥ కీరమునకు నొప్పి ♦ దారువునకు నొప్పి
గోడమీఁద నొకఁడు ♦ గూరుచుండి
కట్టుబట్టలెల్లఁ ♦ గాపాడుచుండును ॥దీని॥ 57

ఎరచేత.

ఆ॥ వె॥ విటులఁను దేనిచేత ♦ వేశ్యకు లోబడు
చేప దేనిచేత ♦ చిక్కుబడును
రెండు నొక్కమాట ♦ నుండును పరికింప ॥దీని॥ 58

చూపుడుబొమ్మ.

ఆ॥ వె॥ మంచివాఁడటంచు ♦ నెంచి మర్యాదకు
పెత్తనంబు నియ్య ♦ పేర్మితోడ
తాను దినఁడు మఱి యి♦తరులను దిననీడు ॥దీని॥ 59

పావయి.

ఆ॥ వె॥ లోకసాయమునను ♦ తొందరపడి లేచి
నిప్పు కౌఁగిలించు ♦ నింగికెగసి
యలవు వచ్చినంత ♦ నవనిపై బడిపోవు ॥దీని॥ 60

ఈఁగ.

ఆ॥ వె॥ రాజుమీఁద నెక్కు ♦ రాతుమీఁదను నెక్కు
నందినెక్కు పిదప ♦ పందినెక్కు
నమృతము పయినెక్కు ♦ నన్నింటిపై నెక్కు ॥దీని॥ 61

చీపురు.

ఆ॥ వె॥ ఉదయముననె లేచి ♦ యువిదలందఱి లేపి
ప్రజల యిండ్లనెల్ల ♦ బాగుజేసి
యలిగి నొక్కమూల ♦ నట్టె కూర్చుండును ॥దీని॥ 62

మఱ్ఱిచెట్టు.

ఆ॥ వె॥ జుట్టు నేలవంచి ♦ గట్టి తపముజేసి
ప్రాప్తమైన యట్టి ♦ ఫలములెల్ల
పక్షి సంతతికిని ♦ పంచిపెట్టుచునుండు ॥దీని॥ 63

పడవ.

ఆ॥ వె॥ పొట్టలోన జనుల ♦ బెట్టుక దయతోడ
కూడు దినక ♦ నోటి గుడ్డతోనె
నడచి పోవుచుండు ♦ నెదుపుగా నీటిపై ॥దీని॥ 64

ఉండ్రాయి.

ఆ॥ వె॥ రాయిగాని రాయి ♦ రమణులోనరుద్రు
విఘ్నపతికిదాన ♦ ప్రీతిగలదు
గడ్డతోడ చెల్మి ♦ గలదు దానికెపుడు ॥దీని॥ 65

నేతిజారి.

ఆ॥ వె॥ ఒంటికొమ్ము గల్గి♦యును గణపతి గాక
తనదుకడుపు నిండ ♦ త్రాగి నెయ్యి
విందు విస్తరులను ♦ విహరింపుచుండును ॥దీని॥ 66

అనామికము లేక ఉంగరపువ్రేలు.

ఆ॥ వె॥ అన్నదమ్ము లేవు ♦ రవని నుండిరి వారి
యందు పేరులేని ♦ యతనిజూచి
నగలు బెట్టుచుందు్రి ♦ నరులు సంతసమున ॥దీని॥ 67

పిల్లి.

ఆ॥ వె॥ గర్భభరముసైచి ♦ కడుపారఁ గన్నట్టి
బిడ్డలంచు నెఱిఁగి ♦ ప్రేమ విడిచి
తండ్రి చంపఁజూచు ♦ తల్లి రక్షించును ॥దీని॥ 68

సింహద్వారపుగజ్జెములు.

ఆ॥ వె॥ అశ్వయుగ్మముండె ♦ నది మేఁత గోరదు
వేచి ప్రజలయిండ్లు ♦ కాచియుండు
గాని పైకి నెక్క ♦ గా వీలుపడ దెప్డు ॥దీని॥ 69

నూనెసీసా.

ఆ॥ వె॥ బట్టకట్టుకొనక ♦ ప్రజల యిండ్లఁ జేరి
తనదుకడుపు నిండ ♦ త్రాగి నూనె
యూగులాడుచుండు ♦ నుఱి మెడ పిడుకొని ॥దీని॥ 70

సొడుసుకాయ.

ఆ॥ వె॥ చెట్టువదలివచ్చి ♦ పొట్టనిండఁగ మెక్క
పుల్ల నోటఁగఱచి ♦ పురుషునెక్క
ప్రీతి మిత్రవరుల ♦ బిచ్చమెత్తించును ॥దీని॥ 71

అరటిపూవులోని కొంగ.

ఆ॥ వె॥ పరులమోములైన ♦ పరికింప నెఱుఁగక
పూవులోన నొదిఁగి ♦ పొంచియుండ
వాని దొంగయండ్రు ♦ వసుధపై జనులెల్ల ॥దీని॥ 72

మంత్రసాని.

ఆ॥ వె॥ పడుపు కత్తెగాదు ♦ పరుల నెఱుంగదు
స్త్రీల కుపచరణము ♦ చేయుచుండు
నట్టిదాని సాని ♦ యందురు జనులెల్ల ॥దీని॥ 73

ఆకాశరామన్న.

ఆ॥ వె॥ చావుపుట్టులేక ♦ జనులు కానఁగరాక
చాటుమాటలెల్ల ♦ నేటికీడ్చు
రాముఁడందు రతని ♦ రఘురాముఁడా కాఁడు ॥దీని॥ 74

సెమిలి.

ఆ॥ వె॥ వేలకొలఁది కనులు ♦ వాలమందునఁగల్గి
గట్టుపుట్టలెల్ల ♦ గలియఁదిరిగి
పాము కంటఁబడిన ♦ భక్షింపుచుండును ॥దీని॥ 75

అరటిగెల.

ఆ॥ వె॥ సుతులు గల్గెనేని ♦ గతులు గల్గునటంచు
శాస్త్రధర్మముండ ♦ జగమునీఁద
సుతుఁడుబుట్టి తల్లి ♦ బ్రతుకును జెడఁగొట్టు ॥దీని॥ 76

విల్లు-ధనస్సు.

ఆ॥ వె॥ జన్నిదంబుకద్దు ♦ జగతీసురుఁడుగాడు
వంగియుండు ముసలి ♦ వాఁడుగాడు
సిద్ధమాయెనేని ♦ యుద్ధంబుగావించు ॥దీని॥ 77

దిప్పకాయ.

ఆ॥ వె॥ చెట్టుమీఁదనైన ♦ ఫుట్టుటయును లేదు
నరులలోన నెపుడు ♦ దిరుగుచుండు
నట్టివాని కాయ ♦ యందురు జనములు ॥దీని॥ 78

సాలగ్రామము.

ఆ॥ వె॥ నరులు నింపు లేక ♦ నాగరికత లేక
గ్రామమొకటి యుండె ♦ భూమియందు
కనుపువిచ్చునేసి ♦ కనకంబు దొరకును ॥దీని॥ 79

జెట్టిగొడ్డు.

ఆ॥ వె॥ గొడ్డనంగ నొప్పు ♦ గడ్డియూ మేయదు
బురదలోన పండు ♦ బుద్ధిగలిగి
కడుపుతోడ నెపుడు ♦ నడచిపోవుచునుండు ॥దీని॥ 80

పేను.

ఆ॥ వె॥ ఆరుకాళ్లుగలవు ♦ నది తుమ్మెదయుగాదు
నల్లరంగునుండు ♦ నమ్మరాదు
నరుల తలలపైని ♦ నటియించుచుండును ॥దీని॥ 81

చొక్కా.

ఆ॥ వె॥ రెండు చేతులుండు ♦ తుండెనూ మఱిలేదు
కడుపు వీఁపులుండె ♦ గౌరవముగ
నరునిమీఁదనెక్కి ♦ నడచిపోవుచునుండు ॥దీని॥ 82

శంకము.

ఆ॥ వె॥ కడలిలోనఁబుట్టి ♦ కమలాక్షుచేఁ జిక్కి
భూమిపైకివచ్చి ♦ పొందుగాను
జనులనోటినెక్కి ♦ సంగీతమును బాడు ॥దీని॥ 83

ఆడుబిడ్డ.

ఆ॥ వె॥ నెలలు తొమ్మిదియును ♦ నేర్పుతో డుత మోసి
కనిన బిడ్డలుండ ♦ ఘనముగాను
బిడ్డయనుచుతన్ను ♦ బిల్తురు జనులెల్ల ॥దీని॥ 84

వెలయాలి.

ఆ॥ వె॥ పెండ్లిరోజు నందు ♦ పెద్ద లెల్లరుగూడి
యంటకట్టినట్టి ♦ యాలుగలుగ
నాలియందు రోకతె ♦ నవనిపై జనులెల్ల ॥దీని॥ 85

సర్పము.

ఆ॥ వె॥ గర్భవాసమందు ♦ కన్నబిడ్డలనెల్ల
కనుల జూడలేక ♦ కరుణమాని
తనదు బిడ్డలనక ♦ తప్పక భక్షించు ॥దీని॥ 86

చింతపండు.

ఆ॥ వె॥ దుఃఖఫలము దెచ్చి ♦ తోడరి మానవులెల్ల
మఱియు రసముపిండి ♦ మరగఁబెట్టి
పొట్టనిండునట్లు ♦ భుజియింపుచుందురు ॥దీని॥ 87

గోమలమూత్రములు.

ఆ॥ వె॥ మలము మూత్రమును ♦ మదిలో నెఱింగియు
బ్రాహ్మణులును గూడ ♦ ప్రాభవముగ
శుద్ధిచేసికొనెద ♦ రిద్ధరనన్నింటి ॥దీని॥ 88

నత్తగుల్ల.

ఆ॥ వె॥ నీటిలోన తనదు ♦ నిలయంబుగట్టుక
తాను లోనదూఱి ♦ తలుపువైచి
పరులు గానకుండ ♦ పంచుకయుండును ॥దీని॥ 89

వడగల్లు-ఉప్పుగల్లు-సన్నికల్లు.

ఆ॥ వె॥ చలువ తియ్యదనము ♦ కలిగించు నొకకల్లు
కూరలందు వేసి ♦ కొనెడికల్లు
మంచివస్తువులను ♦ మర్దించునొకకల్లు ॥దీని॥ 90

బల్లి.

ఆ॥ వె॥ చదువు సాధ్యలైన ♦ చక్కగనెఱుగక
గోడమీఁద తాను ♦ గూరుచుండి
జనుల కందటికిని ♦ శకునంబులను జెప్పు ॥దీని॥ 91

చందురుఁడు

ఆ॥ వె॥ ముసలివాఁడు నగును ♦ పసిబాలుఁడును నగు
నేలమీఁద నెపుడు ♦ నిలువఁబోడు
గాని యతనివలన ♦ కాలంబు దెలియును ॥దీని॥ 92

సూర్యుఁడు.

ఆ॥ వె॥ ఉర్విజనులు జూచి ♦ యోర్వంగ లేరని
పగటిపూఁట వచ్చు ♦ బంధువుగను
అతఁడు లేకయున్న ♦ నవనిపాడై పోవు ॥దీని॥ 93

మేఘుఁడు.

ఆ॥ వె॥ ఉప్పునీరు త్రాగి ♦ యుర్విపై జనులకు
మంచినీటి నిచ్చు ♦ మాన కెపుడు
వానికన్న దాత ♦ వసుధపై మఱిలేఁడు ॥దీని॥ 94

కుంచము.

ఆ॥ వె॥ ధరణిలోన నుండు ♦ ధాన్యరాసుల మీఁది
కెక్కి ప్రజలకెల్ల ♦ లెక్క జెప్పు
తానుదినుట లేదు ♦ తనకు లాభము లేదు ॥దీని॥ 95

ముదము.

ఆ॥ వె॥ మొదలు తుదలు జూడ ♦ మూడక్షరము లుండు
కుతుకమునకు దనరు ♦ కూర్మితోడ
తలనుక్రిందు జేయ ♦ తలక్రిందులును గాదు ॥దీని॥ 96

కంటకం.

ఆ॥ వె॥ మొదలు తుదలు జూడ ♦ మూడక్కరము లుండు
మంటికొప్పచుండు ♦ ముదముతోడ
తలను క్రిందుజేయ ♦ తలక్రిందులును గాదు ॥దీని॥ 97

ఎఱుకరాజు.

ఆ॥ వె॥ కొంప త్రిప్పునట్టి ♦ కుచ్ఛితుండైనను
రాజుపేర బిలిచి ♦ రంగుగాను
గరిమనరుల పండ్లు ♦ కప్పంబు లిత్తురు ॥దీని॥ 98

తరిగి.

ఆ॥ వె॥ కూరవండు టెట్లు ♦ కూష్మాండమును దెచ్చి
చేపలెట్లుచచ్చు ♦ చెరువులోన
రెండు నొక్కమాట ♦ నుండును పరికింప ॥దీని॥ 99

పెరుఁగుతోఁటకూర.

ఆ॥ వె॥ దధియు వనముశాఖ ♦ మధికంబు శాకుండ
నొక్కమాటలోన ♦ నుండు నమరి
దాని కూరవండి ♦ మానవుల్ తిందురు ॥దీని॥ 100

మొక్కజొన్నపొట్ట.

ఆ॥ వె॥ జుట్టు విరియఁబోసి ♦ బట్టలు పదిగట్టి
చెట్టుమీఁదనుండు ♦ చిట్టచివర
పొట్టచించెనేని ♦ పొడచూపు ముత్యముల్
దీనియర్థమేమి గానలోల॥ 101

Scape & Co., Printers, Cocanada:—1914.